LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

Visit Internet Edition @ www.nellore.com

# జమీన్‌రైతు

జమీన్‌రైతు
మీ వ్యాపారాభివృద్ధికి సులువైన సాధనం
ప్రకటన రేట్లు
కాలం సెం.మీ. .......... రూ. 30.00
మొదటి పేజీ.............100% అదనం
ఆఖరు పేజీ ..............50 % అదనం

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు సంపుటి: 70 సంచిక: 28 9.7.1999 శుక్రవారం 12 పేజీలు విడిప్రతి: రూ.2.00లు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

### శరీరం కృశిస్తున్నా ఆనం రామనారాయణరెడ్డి సంకల్ప బలం చలించడం లేదు!

# తెలుగుదగా రైతులకు బాగా అర్థమైంది!

మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు ఆనం రామనారాయణరెడ్డి జరుపుతున్న ఆమరణ దీక్ష నెల్లూరు జిల్లా రైతు పోరాట చరిత్రలో సువర్ణాక్షర లిఖితం కానున్నది. గత తొమ్మిది రోజులుగా అన్నం, నీళ్లు మానేసి దీక్ష పూనివున్నారాయన. రైతుల శ్రేయస్సు కోసం తన శరీరాన్ని తాను కృశింప



చేసుకొంటున్నారు. రోజు రోజుకీ ఆరోగ్యం క్షీణించి పోతున్నది. పది కిలోల వరకు బరువు తగ్గిపోయింది. బిపి పతనమౌతున్నది. మూత్ర పిండాలు వత్తిడికి గురవుతున్నాయి. రామనారాయణ రెడ్డి ఆరోగ్యం దారుణంగా క్షీణించడం పట్ల డాక్టర్లు ఆందోళన చెందుతున్నారు. అనుచరులు, అభిమానుల్లో ఆవేదన, ఆవేశం రగులుకుంటున్నాయి. రాపూరు పరిసర గ్రామాలలో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడుతున్నది. జిల్లా వ్యాప్తంగా అలజడి

ప్రాజెక్ట్, పెన్నాడెల్టా ఆధునికీకరణ ఉద్యమాలు నడిచాయి. కాని ఇప్పటి వలె రైతు ఉద్యమానికి ఇంతటి ప్రజాదరణ ఎప్పుడూ లేదు. రామనారాయణ రెడ్డి సంకల్ప దీక్ష ఫలితం అది.

తెలుగు గంగ నీళ్ల విషయంలో నెల్లూరు జిల్లా రైతులకు గత మూడేళ్ల నుంచి అన్యాయం జరుగుతూనే వుంది. కాంగ్రెస్‌పార్టీ, ఇతర ప్రతిపక్ష నేతలు అభ్యంతరాలు చెప్తూనే వున్నారు. కాని తెలుగుదేశం ప్రభుత్వం, జిల్లాలోని పచ్చచొక్కా మంత్రులు, ఎమ్మెల్యేలు ఎప్పటికప్పుడు ఏదో ఒక అబద్ధం చెప్పి, రైతులను మభ్య పెడుతున్నారు. కృష్ణ నుండి బొట్టు నీరు తేకుండా - పెన్నా, కండ్లేరు వరద నీళ్లను మద్రాసుకు మళ్లిస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్. జనార్ధనరెడ్డి సకాలంలో జిల్లా కాంగ్రెస్ వాదులను చైతన్య పరచి వుండకపోతే - ఈ ఏడాది కూడా అదే జరిగి వుండేది. జూలై 1తేది కండ్లేరు రిజర్వాయర్ మంచినీటి విడుదలకు ఇంజనీర్లు అన్ని సన్నాహాలు చేశారు. జనార్ధనరెడ్డి ప్రోద్బలంతో జిల్లా కాంగ్రెస్ నేతలందరూ ఒక తాటిపై నిలిచి దాన్ని నిల్పారు. కాంగ్రెస్ నేతల అభ్యంతరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాలా తేలికగా తీసుకున్నారు. రెండు రోజులలో మద్రాసుకు నీరు చేరవేస్తానని కరుణానిధికి

పాములూ ఎగిరిపడితే - ఏలిక పాము ఎగిరెగిరి పడిందన్న సామెతగా జిల్లా మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పిచ్చి వాగుడు

నీరు తెచ్చి ఇవ్వాలి అది ఇప్పుడు జరిగే పనికాదు. కండ్లేరు నీరు వదిలితే నెల్లూరు రైతులు తెలుగుదేశం నేతలను చెప్పులతో

వెల్లరు. పైగా అది రెండు రాష్ట్రాల మధ్య అనుమానాలకు, అపార్థాలకు దారి తీస్తుంది. రామనారాయణరెడ్డిని ఎట్లయినా దీక్ష



ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న తనను అరెస్ట్ చేయవచ్చిన ఎస్పీ నరసయ్యను దరికి రావద్దంటూ కణతకు రివాల్వర్‌ను గురిపెట్టుకున్న ఆనం రామనారాయణరెడ్డి. మధ్యలో వివేకానందరెడ్డి కూడా వున్నారు.

వాగాడు. డాక్టర్లు బరువు తగ్గించు కోమని చెప్పినందువల్ల రామనారాయణరెడ్డి నిరాహార దీక్ష చేపట్టాడని; రేపో మాపో లేచి వెళ్లిపోతాడని, రామనారాయణరెడ్డికి అసలు

కొడతారు. కండ్లేరులో వుండేది పెన్నానీరే తప్ప, కృష్ణ నీరు కాదన్న నిజం ప్రతి రైతుకూ తెలిసిపోయింది. ఇంక వారిని మోసం చేయలేరు. మద్రాసుకు నీటి విడుదల ఆలస్యం చేస్తే కరుణానిధి దగ్గర ముఖం

శిబిరం నుంచి తరలింపచేస్తే ఉద్యమం ఆగిపోతుందని భ్రమ పడుతున్నారాయన. అందువల్లే 7తేది అర్ధరాత్రి రెండు గంటలకు దొంగల గుంపు మాదిరి పోలీసు బృందాన్ని

తరువాయి 7వ పేజీలో

# ముఖ్యమంత్రి వంకరబుద్ధి మారడం లేదు - కృష్ణనీళ్లు తేనిదే సమస్య పరిష్కారం కాదు!

రేగుతున్నది. అయినా రామనారాయణరెడ్డి పట్టుదల అణుమంత తగ్గలేదు. తన ఆరోగ్యాన్ని ఏ మాత్రం లెక్క చేయడం లేదు. నెల్లూరు జిల్లా రైతాంగం పట్ల చిన్న చూపుచూస్తున్న తెలుగుదేశం ప్రభుత్వం తన వంకర బుద్ధి మార్చుకొని, రైతులకు స్పష్టమైన హామీ ఇచ్చేవరకు దీక్ష విరమించేది లేదని స్పష్టంగా చెప్తున్నాడు. రామనారాయణరెడ్డి, ఆ పంతంతోనే మొండిగా తిండి మానేసి దీక్ష కొనసాగిస్తున్నాడు.

గత యాభై ఏళ్ల చరిత్రలో జిల్లాలో చాలా రైతు పోరాటాలు జరిగాయి. సోమశిల

అభయం ఇచ్చాడు. రామనారాయణరెడ్డి నిరసన వ్రతం చేపట్టకుంటే అదే జరిగి వుండేది.

వారం రోజులు దీక్ష నడిచిన తర్వాత కూడా చంద్రబాబు వంకర బుద్ధి మారలేదు. తమిళనాడు మంత్రి దొరై మురుగన్ హైదరాబాదు వస్తే - "మీకేమీ భయం లేదు, ఇదంతా కాంగ్రెస్ వాళ్లు చేస్తున్న రాజకీయం; నేను కన్నెర్ర చేసి చూశానంటే వారు క్షణం లోపల తట్టాబుట్ట సర్దుకొని వెళ్లిపోతారు; నీళ్లు పారుతాయి" అని చాలా తేలికగా మాట్లాడాడు ముఖ్యమంత్రి. అన్ని

తెలుగుగంగ అంటే ఏమిటో తెలియదని చులకనగా మాట్లాడాడు చంద్రమోహన్‌రెడ్డి.

కాని ఇప్పుడు జరిగిందేమిటి? తెలుగుగంగ నీళ్ల విషయంలో తాము చేస్తున్న మోసం ప్రతి నెల్లూరు రైతుకు అర్థమైంది. అర్థమయ్యేటట్లు చేశారు. రామనారాయణరెడ్డి ఇది ఎంతలో... అని చప్పరించి తేలికగా తీసుకున్న ముఖ్యమంత్రి; రామనారాయణరెడ్డి దీక్ష వుత్తుత్తిదేనని ఆయనకు తప్పుడు సలహా లిచ్చిన చంద్రమోహన్‌రెడ్డి విచిత్ర పోం... వున్నారు. కుడితిలో పడిన ఎలుకల పరిస్థితి వారిది. మద్రాసుకు కృష్ణ నుంచి మాత్రమే

సింహపురి మహిళా లోకానికి బొమ్మన వారి
ఈ శతాబ్దపు ఆఖరి ఆషాఢమాస డిస్కౌంట్ సేల్
గొప్ప ప్రారంభం: 12-7-1999
అన్నిరకాలపై
30% నుండి 50% వరకు గొప్ప డిస్కౌంట్
అందరికీ ఇదే మా ఆహ్వానం
బొమ్మన సిల్క్ ప్యాలెస్
కాపువీధి, నెల్లూరు. ఫోన్: 333368




జమీన్‌రైతు వ్యవస్థాపకుడు స్వర్గీయ నెల్లూరు వెంకట్రామానాయుడు స్మారక అవార్డును ఇండియాటుడే మాజీ ఎడిటర్ వెంకటనారాయణ్‌కు బహుకరిస్తున్న విశాఖ మాజీ ఎమ్పీ, నెల్లూరీయుడు తిక్కవరపు సుబ్బరామిరెడ్డి. ప్రక్కన పత్రిక మేనేజింగ్ ఎడిటర్ తూపిలి వనమాలి, ఎడిటర్ నెల్లూరు దోలేంద్రప్రసాద్ - సభలో ప్రసంగిస్తున్న వెంకటనారాయణ్.

# అరుదైన పత్రికల్లో మెరుగైన పత్రిక జమీన్‌రైతు

జమీన్‌రైతు వ్యవస్థాపక సంపాదకుడు స్వర్గీయ నెల్లూరు వెంకట్రామానాయుడు గారి జయంతిసభ జూలై 5తేది టౌన్‌హాల్‌లో హర్షంగా జరిగింది. రామానాయుడు జయంతి సభలు జర్నలిజం, సమకాలీన పోకడలపై సమీక్షా సదస్సులుగా వుపకరిస్తున్నాయి. ఇంటలెక్చువల్ గ్యాదరింగ్స్ జరుగుతున్నాయి.

ఈ యేడాది సభకు జమీన్‌రైతు సంపాదకుడు నెల్లూరు దోలేంద్ర ప్రసాద్ స్వాగతించగా, అధ్యక్షత వహించిన విశాఖ ఎమ్పీ, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ మాజీ కార్యదర్శి, నెల్లూరీయుడు తిక్కవరపు సుబ్బరామిరెడ్డి జమీన్‌రైతు మేనేజింగ్ ఎడిటర్ తూపిలి వనమాలి రామానాయుడు అవార్డును ప్రముఖ పాత్రికేయుడు, ఇండియా టుడే మాజీ ఎడిటర్, పలు విదేశీ ప్రసార సంస్థలకు భారతీయ ప్రతినిధి ఎస్. వెంకటనారాయణ్‌కు అందజేశారు.

మాజీ ఎమ్పీ తిక్కవరపు సుబ్బరామిరెడ్డి సభలో హృదయపూర్వక ప్రసంగం చేశారు. జమీన్‌రైతు పండగంటే మేధావుల సమ్మేళనమని, ఎంతటి పెద్ద సభాకార్యక్రమమైనా సినిమాస్టార్లు, సంగీత కచ్చేరీలు లేకుండా జరపలేని ఈ కాలంలో - జమీన్‌రైతు ఒక్కటే తనదైన తరహాలో ఈ వేడుకను నిర్వహిస్తుంది. ఎవరి అండదండలు లేకుండానే 70 ఏళ్లు అవిచ్ఛిన్నంగా, అవిశ్రాంతంగా జమీన్‌రైతు పత్రిక వెలువడు తున్నదంటే సామాన్య విషయంకాదు. మంచిని ఎంచుకోవడంలో ముందుంటూ, చెడును చీల్చి చెండాడంలో జమీన్‌రైతుకు మరే పత్రిక సాటికాదు. ఎవరికీ భయపడని ప్రత్యేక వ్యక్తిత్వమే జమీన్‌రైతును చిరంజీవిగా నిలబెడుతున్నది. సమాజంలో వున్న ఇతర పత్రికలకు జమీన్‌రైతు ఈ విషయంలో మార్గదర్శక మన్నారు. దేశంలో కోకొల్లలుగా పత్రికలు పుట్టుకొస్తున్నప్పటికి వారం రోజులకొకసారి వచ్చే జమీన్‌రైతు కోసం ప్రపంచ వ్యాప్తంగా వున్న నెల్లూరీయులు ఎదురు చూస్తున్నారంటే ఆ పత్రిక ప్రచురించే సంచలనాత్మక, నిష్పాక్షిక వార్తల కోసం శుక్రవారం వస్తే ప్రజలు ఎదురు చూస్తుంటారు. ఈనాడు కొన్ని పత్రికలు అధికార పార్టీకి బాకాలైతే, మరికొన్ని ఎల్లో జర్నలిజానికి ప్రతీకలు. ప్రజాస్వామ్య దేశానికి ముఖ్య సారథులు న్యూస్ పేపర్లు, అందులో పనిచేసే జర్నలిస్టులు. వారు దారి తప్పిననాడు సమాజం వక్రగతిన నడుస్తుంది. 40 ఏళ్లక్రితం నెల్లూరువేరు - ఇప్పటి నెల్లూరు వేరు. టౌన్‌హాల్‌లో కూర్చొని చిన్న సభల తాలూకు స్మృతి మదిలో మెదలుతుంది. నేను నెల్లూరులో పుట్టాను. హైదరాబాద్‌లో వ్యాపారాలు చేశారు. ఎమ్పీ అయ్యింది విశాఖపట్నంలో. దీనికి మంచి మనసు, ఎదుటి వారిని ప్రేమించే గుణం తనలో వుండడమే కారణమన్నారు.

నన్ను పార్లమెంట్ సభ్యునిగా పంపిన విశాఖపట్నం ప్రజల ఆశలు ఏనాడు వమ్ముజేయలేదు. వివిధ చర్చల్లో పాల్గొని తొలి యేడులోనే వుత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందాను. దీనివల్ల ఏదైన సమస్యమీద మంత్రులు, బ్యూరోక్రాట్ల వద్దకు వెళితే వెనువెంటనే స్పందిస్తున్నారు.

ఎవరైనా జీవితంలో అభివృద్ధి సాధించాలంటే మనలో గర్వం వుండకూడదు. పది మందికి సహాయపడే మనస్తత్వం అలవడాలి. సమాజాన్ని గుర్తించి పోవాలని చెప్పారు. నెల్లూరీయులు ఏ పనిమీదనైనా తనను కలిస్తే వారికి కావాల్సిన సాయం చేసేందుకు తాను సదా సిద్ధమని చెప్పి ముగించారాయన.

## రామానాయుడు జయంతి సభలో విశ్వపాత్రికేయుడు వెంకటనారాయణ్ ప్రశంస

భారతదేశంలో పత్రికా స్వేచ్ఛ పత్రికాధిపతుల చేతుల్లో బందీగా వుందని ఎస్. వెంకటనారాయణ్ అభిప్రాయపడ్డారు! ఆయన సమకాలీన పత్రికా రంగం ధోరణిపై విశ్లేషణాత్మకమైన, అర్థవంతమైన అరమరికలు లేని ప్రసంగం చేసి సభికులను ఆకట్టుకొన్నారు. పాతరోజుల్లో నాడు పత్రికా రంగంలో వున్న విలువలు నేడు లుప్తమయ్యాయి. వర్తమాన పత్రికా రంగం పారిశ్రామికవేత్తల స్వార్థ ప్రయోజనాలపై ఉపయోగపడుతుంది. డబ్బు సంపాదనే ధ్యేయంగా పత్రికా వ్యాసంగం కొనసాగుతుంది. జర్నలిజం గూర్చి ఓనమాలు తెలియని పారిశ్రామికవేత్తలు ఎడిటర్లుగా కొనసాగే దౌర్భాగ్య రోజులివి. పత్రికల సంఖ్య, వాటి పరిధి గణనీయంగా పెరిగినప్పటికీ, పత్రికల్లో నైతిక విలువలు మాత్రం పతనావస్థకు దిగడం ఆందోళన కలిగిస్తుందన్నారాయన. పరిశోధనాత్మక జర్నలిజానికి కాలం చెల్లింది; నాయకుల ప్రకటనలు వారి నిత్య కార్యక్రమాలకే అగ్రాసనం లభిస్తుందే తప్ప ప్రజా సమస్యల పరిష్కారానికి చోటు దొరకక పోవడం బాధాకరమైన విషయమన్నారు. అర్హత లేని వ్యక్తులు, అసమర్థులు ఎడిటర్లుగా చెలామణి కావడం వల్లనే ఎడిటోరియల్ స్థాయి దిగజారి పోయింది. పత్రికలను డబ్బు సంపాదించే కర్మాగారాలుగా భావించే పత్రికా యాజమాన్యాలు వున్నంత వరకు ఈ పరిస్థితిలో మార్పు వచ్చే అవకాశమే లేదు. భారతదేశ పత్రికా రంగానికి చెడుకాలం దాపురించింది. ప్రకటనల కోసం పత్రికా యాజమాన్యాలు పడుతున్న ఖర్చులో పదవ వంతు కూడా పరిశోధనాత్మక జర్నలిజానికి వినియోగించక పోవడం విచారకరమైన విషయమని అభిప్రాయపడ్డారు. పత్రికల్లో నైతిక విలువలు గతకాలపు ఆనవాళ్లుగానే మిగిలి పోయాయి. ప్రపంచం నలు మూలల ఎప్పుడేం జరిగినా ఎప్పటికప్పుడు తాజా

తరువ 12వ పేజీలో



PHACOEMULSIFIER

# సింహపురి ప్రజలకు శుభవార్త!

## ఫ్యాకో ఆపరేషన్ కొరకు మద్రాసు, మదురై వెళ్ళనవసరం లేదు

### ఫ్యాకో ఎమల్సిఫికేషన్ ప్రయోజనాలు

(శుక్లమునకు కుట్లు వేయకుండా అధునాతన ఆపరేషన్లు

- శుక్లం ముదిరేంతవరకు పేషంట్ వేచి వుండనవసరం లేదు.
- కేవలం 5 మి.మీ. రంధ్రం ద్వారా అల్ట్రాసౌండ్ సహాయంతో శుక్లమును తొలగించి IOL అమర్చుట.
- ఫ్యాకో సర్జరీ చేసిన 2-3 గంటలలో ఇంటికి వెళ్ళవచ్చు.
- ఫ్యాకో సర్జరీ జరిగిన 10-20 రోజులలోనే యథావిధిగా పనులు చేసుకొనే సౌకర్యం.

డాక్టర్ పి.ఎల్. రావు
M.S., F.P.S.M. (మదురై)

# మాడరన్ కంటి వైద్యశాల

డాక్టర్ పి. భారతి
M.B.B.S., D.O. (మదురై)

16/184, కె.వి. అగ్రహారం, (బ్యాంక్ ఆఫ్ ఇండియా వెనుక వైపు), ట్రంకురోడ్డు, నెల్లూరు, ఫోన్: 324868

